జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 6-1-2025 | ఎడిటర్: చౌదరి ప్రమోద్ కుమార్ | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 211 పేజీలు: 4 వెల : రూ.7

## బాలికపై అత్యాచారం

**శ్రీకాకుళం క్రైం, జనవరి 5 (వార్త):** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ఓ బాలికపై కె.రాజు(23) మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలిక తల్లి ఆయాగా, తండ్రి ఓ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. వారు పనికి వెళ్లే సమయంలో రాజు బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. కొంతకాలంగా బాలికకు తినుబండారాల్లో మత్తుమందు కలిపి లైంగికంగా దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఆమె గర్భిణి. బాలిక శరీరం, ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు ఆమెను నిలదీయడంతో విషయం బయటపడింది. ఈ విషయం అమ్మనాన్నలకు చెబితే వారిపై కేసులు పెట్టిస్తానని, నాకు రాజకీయ పలుకుబడి ఉందని బెదిరిస్తుండేవాడని బాలిక తెలిపింది. బాలిక తల్లి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని దీనిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ బాలరాజు తెలిపారు. శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద దర్యాప్తు చేస్తున్నారన్నారు.



# చైన్‌స్నాచింగ్ కలకలం

* రెచ్చిపోతున్న దొంగలు * బైక్‌లపై వచ్చి దొంగతనాలు * ఇటీవల ఉద్దానంలో వెలుగుచూసిన ఉదంతాలు * మెళియాపుట్టి మండలంలో బంగారు పుస్తెలతాడు అపహరణ



**మెళియాపుట్టి, జనవరి 5 (వార్త):** కొందరు వ్యక్తులు వ్యసనాలకు గురై చివరకు దొంగతనాలకు పాల్పడుతున్నారు. మద్యం, గంజాయి తాగిన మత్తులో, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఆశతో ఏకంగా దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతూ చివరికి జైలుపాలవుతున్నారు. జిల్లాలో చైన్‌స్నాచింగ్ కేసులు ఎక్కువవుతున్నాయి. గతనెలలో ఉద్దానంలో ఇద్దరు మహిళల మెడలో బంగారు ఆభరణాలు తెంపుకొని పోవడమే గాకుండా దాడులకు సైతం చైన్‌స్నాచర్లు పాల్పడుతున్నారు. పోలీసులు చైన్‌స్నాచర్లను పట్టుకుని కటకటాలకు పంపిస్తున్నా కొందరిలో మార్పు కనిపించడం లేదు. మెళియాపుట్టి మండలంలో ఆదివారం చైన్‌స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. కోడల్ని చూసేందుకు కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మెళియాపుట్టి గ్రామ సమీపంలో టెక్కలి వెళ్లే మార్గమధ్యంలో వేరొక ద్విచక్ర వాహనంపై అగంతకులు వచ్చి మహిళ మెడలోనున్న బంగారు పుస్తెలతాడు తాడును తెంపుకొని పోయిన ఘటన మెళియాపుట్టి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కోటబొమ్మాళి మండలం సుబ్బరాయుడుపేట గ్రామానికి చెందిన బాడాన రమణమ్మ భర్త అప్పన్నతో కలిసి మోటార్ సైకిల్ పై కొసమాలలో ఉన్న తన కోడల్ని చూడడానికి వస్తుండగా మెళియాపుట్టి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న టెక్కలి రోడ్డు మార్గంలో నిర్మాణం జరుగుతున్న ఏకలవ్య స్కూల్ వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వ్యక్తి హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చి వెనక కూర్చున్న బాదాన రమణమ్మ మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకొని పారిపోయాడు. దీంతో బాధితురాలు రవణమ్మ మెళియాపుట్టి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

## పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు 11కు వాయిదా

**శ్రీకాకుళం క్రైం, జనవరి 5 (వార్త):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి షెడ్యూల్ అనుసరించి ఈనెల 8న నిర్వహించాల్సిన పోలీస్ కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు 11కు వాయిదా వేశామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ఇతర శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వాయిదా వేయడం జరిగిందని, అభ్యర్థులు గమనించాలన్నారు. 8 తేదీన హాజరు కావలసిన అభ్యర్థులు 11వ తేదీన హాజరుకావాలన్నారు. నోటిఫికేషన్ షెడ్యూల్ మేరకు జనవరి 8 తేది మినహా మిగిలిన తేదీల్లో దేహ దారుఢ్య పరీక్షలు యదావిధిగా జరుగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు.కాల్ లెటర్ లో తెలిపిన నిర్దేశించిన తేదీలు, సమయానికి అభ్యర్థులు హాజరు కాగలరని ఎస్పీ కోరారు.



## ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టులో

# వసూళ్లపర్వం

* మీడియా పేరు చెప్పి వసూలు చేసిందెవరు?
* అంగన్వాడీ కేంద్రాల్లో ఎంత వసూలైంది
* వసూళ్లపర్వానికి తెరలేపింది ఎవరు?
* ఆయాలను సైతం వదలకుండా కలెక్షన్లు
* వసూలు చేసింది ఎంత? పంపిణీ చేసింది ఎవరు?
* ఎవరి వాటా ఎంతెంత? మిగిలిన సొమ్ములు ఎవరి జేబుల్లోకి
* సమగ్ర వివరాలతో త్వరలో 'జాతీయ వార్త'లో కథనాలు




(శ్రీకాకుళం క్రైం-వార్త)

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఉచిత మధుమేహం వ్యాధి పరీక్షలు




**పలాస, జనవరి 5 (వార్త):** లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస ఆధ్వర్యంలో కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలిలో ఉచిత మధుమేహం వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధుమేహ వ్యాధి మనదేశంలో తీవ్రంగా ఉందని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా నియంత్రించ వచ్చని, క్రమం తప్పకుండా వైద్యులు సూచన మేరకు మందులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూముల శ్రీనివాసరావు, తంగుడు ఉదయకుమార్, మల్లా మనీలకుమార్, బోయిన తరుణ్, మల్లా మనోజ్, పెంట సాగర్ పాల్గొన్నారు.


# పూర్వ విద్యార్థులు ఔదార్యం

**మందస, జనవరి 5(వార్త):** మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఔదార్యం చూపారు. శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.. రాజుల కాలంనాటి విద్యాలయం. లక్షల మంది విద్యార్థుల చదువుల తల్లి. 125 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విద్యాలయంలోని ముందు భాగంలో గల చారిత్రాత్మక భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, దాతలు తమ ఐకానిక్ భవనాన్ని బాగు చేసుకోవాలని నిర్ణయించారు. రూ.లక్షలు అవసరం. దీంతో దాతలు, పూర్వ విద్యార్థులు చేయూత అందిస్తుండడంతో రాజుల నాటి భవనం పూర్వ వైభవం చక్కదిద్దుకోవడానికి సిద్ధపడుతోంది. నిధులు చాలకపోవడంతో పూర్వ విద్యార్థులు చేతనైన సాయం అందిస్తునే ఉన్నారు. 2003వ సంవత్సరంలో ఒడియా మీడియంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాల పరిస్థితి కళ్లారా చూసి, రూ.25,001 అందజేశారు. పూర్వ విద్యార్థులైన జితేంద్రప్రాన్సిస్ సడంగి, చైతన్యగౌడ, ఘనశ్యాంగౌడ, రమేష్ కుమార్ చౌదరి, నాగేశ్వరమనరంజన్, పాటమోహని,



ప్రంగ్యాకుమారిబిస్వాస్తాయి, సికోట పండా, వందన పాత్రో, మోమోత మహరణ, సాగరికగౌడ, వందన పాణిగ్రాహి తదితరులు ఈ సాయాన్ని మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ ఫోరం ప్రతినిధులు అందజేశారు. 2003 బ్యాచ్ విద్యార్థుల ఔదార్యాన్ని స్థానికులు అభినందించారు.

# చరిత్ర గతిని మార్చిన ధీరవనిత పూలే



**మందస, జనవరి 5(వార్త):** ప్రాచీన కాలంలో చార్వాకులు, బుద్ధుడు, వేమన తర్వాత ఆధునిక కాలంలో సావిత్రిబాయి పూలే దంపతులు వైదిక సంస్కృతికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని నెలకొల్పడంలో విప్లవాత్మకమైన పాత్ర పోషించిన ధీరవనితగా సావిత్రిబాయి పూలే నిలిచిందని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం కన్వీనర్ మార్పు జగన్మోహనరావు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించారు. తెలుగు సీమ కవులు కళాకారుల వేదిక జిల్లా కన్వీనర్ మామిడి కోదండరావు మాట్లాడుతూ మహిళలకు విద్యాభ్యాసం నిషేధించిన దేశంలోనే ఆమె తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయునిగా పనిచేసి చరిత్రలో నిలిచిందన్నారు. భారతదేశంలో భిన్నత్వంతో కూడిన ఈ అంశాలలోని వైరుధ్యాన్ని అర్థం చేసుకోకుండా ఆనాటి సమాజాన్ని సమూలంగా అర్థం చేసుకోలేమన్నారు. ఆచరణకు అనుచరణకు అనుగుణంగా సావిత్రిబాయి పూలే లక్ష్యసాధన వైపు నడిచినప్పుడే ఆమెకి ఇచ్చిన ఘనమైన నివ్వాలని ఆయన అన్నారు. నల్ల హడ్డి మాస్టారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలో వెనుకబడిన బీసీ కులమైన తోటమాలి కులంలో సావిత్రిబాయి 1831 జనవరి 3న జన్మించారని, 1840లో 9 ఏళ్ల వయసులో సావిత్రిబాయి వివాహం జరిగిందన్నారు. సావిత్రిబాయి పూలే వివాహ అనంతరం తన సహచరుడు జ్యోతిబాపూలే ప్రారంభించిన సంఘ సంస్కరణ ఉద్యమంలో అడుగులు వేసి క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారన్నారు. ఆమె చేసిన కృషి మహిళలకు దిక్సూచి వంటిదని అన్నారు. టి. జయరాం, దుర్యోదన మాట్లాడుతూ సావిత్రిబాయి ఆనాటి కాలానికి ఒక సామాన్య స్త్రీ మనువాద భావజాలంపై చేసిన పోరాటం అసామాన్యమని, చరిత్ర వీరులను వీరులను సృష్టిస్తుందన్నది విశ్వాసం కాదు అదొక సత్యమన్నారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన తర్వాత కూడా స్త్రీల అణిచివేత, కుల మతతత్వాలు, మూఢత్వం, నూతన రూపంలో వలస దోపిడీ నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. ఈ అణిచివేతలకు మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మనమంతా ఏకమయిన కార్యాచరణ మాత్రమే సావిత్రిబాయికి నిజమైన నివాళి కాగలదని అన్నారు. కార్యక్రమంలో డి.నారాయణరావు, ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదుల దాడులను ఖండిస్తున్నాం

***ప్రజా సంఘాల నాయకులు *బొడ్డపల్లిలో రౌండ్ టేబుల్ సమావేశం**

**పలాస, జనవరి 5 (వార్త):** భావ ప్రకటన స్వేచ్ఛపై మతోన్మాదుల దాడులను ఖండిస్తున్నాంని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బొడ్డపల్లి లోని అమరవీరుల స్మారక భవనంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ అధ్యక్షత వహించారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రియమైన ప్రజలారా ప్రజాస్వామిక వాదులారా డిసెంబర్ 29న హైదరాబాద్ వీక్షణం బుక్ స్టాల్ లో ఎడిటర్ వేణుగోపాలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాంని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించడం భిన్న అభిప్రాయాలు కలిగి ఉండటం రాజ్యాంగం చెప్పినట్టు శాస్త్రీయ భావజాలాలను ప్రకటన చేయటం మనిషి యొక్క నైతిక హక్కు ఈ హక్కును నేడు మతోన్మాద శక్తులు అడ్డుకుంటు అడ్డుకోవడమే గాకుండా భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. 33 ఏళ్ల కిందట బాలాజీ పుణ్యక్షేత్రం బౌద్ధ క్షేత్రమే అనే ఈ పుస్తకం ప్రచురించబడిందన్నారు. ఈ పుస్తకము అనేక భాషల్లోనూ అనువాదమై ఉందని తెలిపారు. ఇప్పుడు తెలుగులో కూడా అనువాదమై విడుదల అయిందన్నారు. ఈ పుస్తకముతో వేణుగోపాల్ బృందానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. తన బుక్ స్టాల్లో ఈ పుస్తకాన్ని అమ్మకానికి వేణుగోపాల్ బృందం ఉంచారన్నారు. దీన్ని



కొందరు దేశద్రోహంగా ప్రకటిస్తుండడం అన్యాయమన్నారు. సాహితీవేత్త, రచయిత వేణుగోపాలంపై జరుగుతున్న దాడులను ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయిని తెలిపారు. ఆయనపై వస్తున్న బెదిరింపులపై ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు సాలిన వీరస్వామి, లక్ష్మణరావు, దుర్యోధన, గంగయ్య, ఎర్రయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి పిండి వెంకట్రావు, పూర్ణచంద్రరావు, దన్న కృష్ణ పాతనపల్లి వైకుంఠం, తెప్పల ఢిల్లీ రావు, ఆనంద్ లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ నాయకులు కోనేరు రమేష్, మురళి, దిలీప్ బారికయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

**పలాస, జనవరి (వార్త):** పలాస మండలం కైజోలకి చెందిన తెప్పల ఆదినారాయణ అనారోగ్యంతో బాధపడుతు విశాఖపట్నం కేర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆదినారాయణను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆదినారాయణ ఆరోగ్యంపై ఆరా తీశారు.





## కేంద్రమంత్రి, విప్‌లకు జెడ్పీటీసీ సన్మానం

**సోంపేట, జనవరి 5 (వార్త):** కేంద్ర విమానయాన శాఖ మంత్రి, జిల్లా పార్లమెంటేరియన్ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్, ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ బాబులకు సోంపేట జెడ్పిటిసి దంపతులు తడక యశోద, స్థానిక సర్పంచ్ జోగారావులు శనివారం దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుకు కేంద్ర మంత్రి హెూదాలో రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ గా అశోక్ బాబు లు తొలిసారి అడుగు పెట్టడంతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలు చూడకుండా పనిచేయడం తమ బాధ్యతని, గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో కేంద్ర మంత్రి పాల్గొనడం గ్రామస్తులు అదృష్టం అని పలువురు పెద్దలు పేర్కొన్నారు.

### తెలుగు మహాసభలకు హాజరుకావాలని
## కేంద్ర మంత్రికి వినతి



**సోంపేట, జనవరి 5 (వార్త):** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో మార్చి నెలలో జరిగే తెలుగు మహాసభలకు ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరు కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు నిర్వహణ కమిటీ విజ్ఞప్తి చేసింది. నిర్వహణ కమిటీ ప్రతినిధి శివకుమార్ బారువలో ఆహ్వాన పత్రికను మంత్రికి అందజేశారు, రాయపూర్, భిలాయ్, బిలాస్పూర్, జగదల్పూర్ , దుర్గ్ ప్రాంతాల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అధిక సంఖ్యలో ఉన్నారని, ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం తెలుగు భాష అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం, తెలుగు వారికి ఆనందానికి గురిచేసిందని అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చర్య తెలుగు భాషాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రాయపూర్‌లో జరగబోయే తెలుగు మహాసభలకు ఈ ప్రాంతానికి చెందిన ఎంపీ రామ్మోహన్ నాయుడు హాజరై తన సందేశాన్ని ఇవ్వాలని కోరారు 1997 లో ప్రవాసాంధ్ర ప్రజానాట్యమండలి ఆహ్వానం మేరకు అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న దివంగత ఎర్రం నాయుడు భిలాయ్‌లో హాజరయ్యారని గుర్తు చేశారు. రాయపూర్‌కు రామ్మోహన్ నాయుడు హాజరు కావాలని కోరామన్నారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

## యువత రక్తదానం

**మందస, జనవరి 5(వార్త):** కష్టాల్లో ఉన్నామంటే సాయం చేయడానికి యువకులు ముందుకు వస్తున్నారు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతున్నారు. మందస మండలం కిల్లోయి గ్రామానికి చెందిన భువన అనే వ్యక్తికి హార్ట్ సర్జరీ చేయాలని వైద్యులు చెప్పారు. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో సర్జరీ చేయాల్సిఉండగా 4యూనిట్ల రక్తం అవసరం కావడంతో శ్రీపవనపుత్ర సేవా సంస్థను సంప్రదించారు. దీంతో సంస్థ సభ్యులైన మందస మండలం జిల్లుండ గ్రామానికి చెందిన నెయ్యల ప్రేమ్ కుమార్, కద్దాల హరీష్, అంబుగాం గ్రామానికి చెందిన కొర్నాల ధనుంజయ్, రాజమండ్రి తరుణ్ స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చారు. శ్రీకాకుళం వెళ్లి రక్తదానం చేసి రోగిని ఆదుకున్నారు. రక్తదాతలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, సమాజ సేవకుడు జీకేనాయుడు, శ్రీపవనపుత్ర సేవా సంస్థ వ్యవ స్థాపకుడు మజ్జి భాస్కరరావు అభినందించారు. నెయ్యల ప్రేమ్ కుమార్, కద్దాల హరీష్, కొర్నాల ధనుంజయ్, రాజమండ్రి తరుణ్ లను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అవయవ దానం, రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546